# ఆర్టీసీ వ్యవహారాలపై చర్చ

**రాయచోటి ఫిబ్రవరి 6 ప్రభాత వార్త**

రాష్ట్రంలోని ఆర్టీసీ రీజనల్ జోన్ బోర్డు చైర్మన్లు నూతనంగా ఏర్పడిన ఆర్టీసీ బోర్డు డైరెక్టర్లు, విజయ నగరం జోనల్ చైర్మన్ దున్నుదొర, విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు సచివాలయంలోని రవాణా శాఖ మంత్రి చాంబర్ లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రెండేళ్ల పాటు ఆర్టీసీ వ్యవహారాలు పర్యవేక్షించావాల్సిన అంశాలపై బోర్డు డైరెక్టర్లు తో మంత్రి చర్చించారు.




# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 07 ఫిబ్రవరి 2025


## రాష్ట్ర డిజిపితో అన్నమయ్య జిల్లా ఎస్పీ

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపిగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా ని మంగళగిరి రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు, నూతన డీజిపికి శుభాకాంక్షలు తెలియజేశారు.





మంత్రి వర్గ సమావేశంలో పాల్గొన్న మండిపల్లి

# ప్రతి ఇంటా ప్రగతి.. అదే పి4 పాలసీ లక్ష్యం





**కడప, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటినీ ప్రగతి పథంలో నడిపించి.. అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో.. రాష్ట్ర ప్రభుత్వం పి4 పాలసీని అమలు చేస్తోందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి.. రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా దూరం చేసే దిశగా.. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయనున్న పి4 ప్రణాళికపై.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగా హాలు నుండి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితిసింగ్, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సీపీవో హాజరతయ్య, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.సీఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న ఉగాది నాడు ప్రారంభించ తలపెట్టిన పి4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పార్ట్నర్ షిప్) పాలసీ అమలు పై గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లా జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అత్యంత ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు వివిధ రంగాల నిపుణులను భాగస్వామ్యం, వారి నైపుణ్యం, వనరులు, మార్గదర్శకత్వాన్ని పంచుకోవడం ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేపట్టి అత్యంత విజయవంతంగా నిర్వహించిన.. "జన్మ భూమి" కార్యక్రమం స్ఫూర్తిగా.. జిరో పావర్టీ, పి4, నియోజకవర్గ విజన్ ప్లాన్ ను ఒక సమిష్టి శక్తిగా అమలు చేయాలన్నారు.అందుకు సంబంధించి రాబోయే 30 రోజుల్లో, ప్రభుత్వం జీరో పావర్టీలో భాగంగా పి4 విధానంపై అందరి ఆలోచనలు, అభిప్రాయాలను సేకరిస్తోందన్నారు. ప్రతి ఒక్కరి అవసరాలు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాన్ని రూపొందించడంలో ప్రతి ఒక్కరు అంతర్భాగంగా చొరవ చూపాలన్నారు.ఈ ప్రణాళికలో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ కోసం రూపొందించిన ప్రశ్నపత్రం సర్వేను ప్రణాళికా విభాగం రూపొందిస్తుందన్నారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 7 నుండి 22వ తేదీ వరకు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వేలో జిల్లా పౌరులను భాగస్వామ్యం చేసే లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు.స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ.. రానున్న 5 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు.

## బయోగ్యాస్ ప్లాంట్ల నిమిత్తం భూమిని గుర్తించాలి



**రాయచోటి ఫిబ్రవరి 6ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా సున్నా పేదరికం పి 4 పాలసీకి అనుగుణంగా నియోజకవర్గస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం విజయవాడ నుంచి సున్నా పేదరికం పి4 విధానం మరియు నియోజకవర్గ అభివృద్ధి విజన్ ప్రణాళికల తయారీ, కంప్రెస్డ్ బయో గ్యాస్ (CBG) ప్లాంట్ల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు మరియు MSMని సర్వే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ విసీకి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి4 పాలసీ రూపొందించడానికి తీసుకోవాలల్సిన అంశాలు, జిల్లాలలో చేపట్టాల్సిన చర్యలు తదితరాలపై సమావేశంలో పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రేపటి (శనివారం) నుంచి ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యంతో (పి 4పాలసీ పై) ప్రజలు స్టేక్ హోల్డర్స్ నుంచి ఆన్లైన్ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తామన్నారు. ఆ అభిప్రాయాలు అన్నింటిని క్రోడీకరించి ఇంకా ఏదైనా మెరుగుపరచాల్సిన అంశాలు ఉంటే చేర్చి ఉగాదినాడు స్వర్ణాంధ్ర విజన్ ప్రణాళిక మొదటి సూత్రమైన సున్నా పేదరికం సాధనకు పి 4పాలసీ అమలు చేయాలని ముఖ్యమంత్రి సంకల్పించారన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్ సూక్ష్మస్థాయిలో అమలు కావాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశం. అందుకనే గ్రామస్థాయి పంచాయతీ మండల డివిజన్ జిల్లా స్థాయి వరకు ప్రణాళిక రూపొందించాలన్నది ప్రధాన ఉద్దేశం. దారిద్యరేఖకు దిగువనన్న 20శాతం కుటుంబాలను అభివృద్ధి చేయడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక విజన్ కార్యాచరణ ఉండాలి. రాష్ట్రంలో పేదరికం నిర్మూలించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ క్రమంలో విజన్ ప్రణాళిక ఎంత త్వరగా కార్యరూపంలోకి తేవాలి, అందుకు కావాల్సిన ప్రణాళిక, తగిన విధంగా సెట్ అప్, ఏ రకమైన మానవ వనరులు ఉండాలి, ఎలా చేయాలి వీటన్నిటికీ సంబంధించి ఒక స్పష్టమైన అవగాహనకు రావాలన్నారు. పేదరికంలో క్రింద ఉన్న 20 శాతం కుటుంబాలను ఎలా గుర్తించగలగాలి, నియోజకవర్గ ప్రణాళికల రూపకల్పన, అందులో పొందుపరచాల్సిన అంశాలు వాటిని ఏ విధంగా అమలు చేయాలి అందుకు గల సాధ్యసాధ్యాయులు పర్యవేక్షణ తదితరాలలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలలో కంప్రెస్డ్ బయో గ్యాస్ (దితీబి) ప్లాంట్ల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు వేగవంతం చేయాలని కలెక్టర్లకు సూచించారు. అలాగే జిల్లాలలో జరుగుతున్న ఎం.ఎస్.ఎం.ఈ సర్వే ప్రగతి పై సమీక్షించారు. 86శాతం తో అన్నమయ్య జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం ఉండడం పై అభినందించారు. సర్వే పూర్తి చేయడానికి తగు సూచనలు జారీ చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పేదరికం నిర్మూలనకు ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. వీసీలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన ఆదేశాలను అమలు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం ప్రతి మండలంలో ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములను గుర్తించాలని సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ సర్వే త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ వీసీలో డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భోగాంజనేయ స్వామి రథోత్సవ సేవలో జగన్‌రాజు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త**

కోరిన కోరికలు తీర్చే మహిమాన్వితుడు శ్రీ భోగాంజనేయ స్వామి అని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. నందలూరు మండలం కుంపిణీ పురం గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ భోగాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు నిర్వహించిన రథోత్సవాన్ని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడుతో కలిసి పూజలు నిర్వహించి కొద్దిసేపు భక్తులతో కలిసి స్వామి రథ సేవలో పాల్గొన్నారు. వేద పండితులు వేదమంత్రాలతో స్వామివారి శాలువా వేసి పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అంతకుముందు గ్రామంలో పర్యటించిన జగన్ మోహన్ రాజుకు గ్రామస్తులు బాండ్ వాయిద్యాల మధ్య పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య,మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్లమెంట్ అధికార ప్రతినిధి అమ్మినేని అజయ్ కుమార్,చింతకాయలపల్లి సర్పంచ్ చుక్కా యానాది,జెసిబి భాస్కర్, గణపతి సుధాకర్,పోత్తపి భాస్కర్,విట్లాచారి స్వామి,తుంటి ఆంజనేయులు,గోపాల్ రాజు, పూలపత్తూరు మల్లికార్జున రాజు,గంగనపల్లి శ్రీనువాసులు,మీసాల శ్రీను,నువ్వుల శివయ్య, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ట్రాఫీక్ నిబంధనలు పాటించాలి

**దువ్వూరు, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:**



వాహనాలు నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫీక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ వినోద్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక మూడు రోడ్ల కూడలిలో ప్రైవేట్ బస్సు డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత మాసోత్సవాల సంధర్భంగా అవగాహణ కల్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆటోలలో పరిమితికి మించి జనాన్ని తీసుకుపోరాదని, అలా వెళితే కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే ప్రైవేటు పాఠశాలల బస్సులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రోడ్డు రవాణా శాఖ అధికారి నుండి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలన్నారు. ఇవన్ని పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి మహోన్నతమైనది



**బద్వేలు, ఫిబ్రవరి6, ప్రభాత వార్త**

భారతీయ సంస్కృతి మహోన్నతమైనదని, అది అంతరిస్తే మానవజాతికి మనుగడ లేదని డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీ కడప వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి విశ్వనాథ్ కుమార్ అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయంలో సెమినార్ హాల్లో జరిగిన సమావేశంలో జరిగిన వర్డ్ నేషనల్ సెమినార్ లో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీపై కన్వీనర్ గా పాల్గొని ఆయన ప్రసంగించారు వీ.సీ మాట్లాడుతూ మన ప్రాచీన చరిత్ర సంస్కృతి నుండి గుణపాఠాలు నేర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మన సంస్కృతి విధ్వంసానికి కొన్ని దుష్టశక్తులు కంకణం కట్టుకున్నాయని, వాటిని ఎదుర్కొని తిప్పి కొట్టాలన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఢిల్లీకి చెందిన నేషనల్ జాయింట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ముంతా లక్ష్మణ్ జి మాట్లాడుతూ మానవజాతి మనుగడకు మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రతి ఒక్క భారతీయుడు పాటుపడాలన్నారు. వేల ఏళ్ల మన సంస్కృతి సంప్రదాయాలను విస్మరించి విదేశీ సంస్కృతిని స్వాగతించడం క్షమార్హం కాదన్నారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగుపేట హనుమంతరావు ప్రసంగిస్తూ రాయలసీమ అని పేరు నామకరణం చేసింది గాడి చర్ల హరి సర్వోత్తమరావు అన్నారు. భారతీయ సంస్కృతిలో ఆంధ్ర ప్రదేశ్ ఘనత చాలా గొప్పది అన్నారు రాయలసీమకు తొలి వాకిలి కడప గడపన్నారు. తొలి శాసనం అష్టదిగ్గజ కవులలో ముగ్గురు ప్రబంధ కవులు, ప్రజాకవి వేమన, బ్రహ్మంగారు, మహా కవయిత్రి మొల్ల, బద్దెన కవి, అన్నమాచార్యులు, పోతన, ఆంగ్లేయ చక్రవర్తి సిపి బ్రౌన్, సరస్వతీపుత్ర పుట్టపర్తి నారాయణాచార్యులు, గడియారం వెంకట శేష శాస్త్రి, అవధాన కవులు ఎందరో నడయాడి జిల్లా సాహిత్య కీర్తిని నలుగు దిశలా చాటారన్నారు.

# బీసీ రుణాలపై అవగాహన

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**



బీసీ కులాల ఆర్థిక అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసే రుణాలపై అమరావతిలోని బిసి కార్పొరేషన్ కార్యాలయం లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అధ్యక్షతన బీసీ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లతో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భాగంగా పలువురు చైర్మన్లు, డైరెక్టర్లు మాట్లాడుతూ బీసీ రుణాలకు వారం రోజులే గడువు ఇవ్వడం వలన చాలామందికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సమయానికి రాకపోవడం వల్ల చాలామంది దరఖాస్తు చేసుకోలేక పోతున్నారని మరికొంత సమయం ఇవ్వాలని మంత్రిని కోరారు. మంత్రి సవిత స్పందిస్తూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమయం పెంచేలా కోరుతామని హామీ ఇచ్చారు.

## క్యాన్సర్‌పై అవగాహణ

**దువ్వూరు, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:**



మండలంలోని చింతకుంట-1 సచివాలయం నందు అనుమానిత క్యాన్సర్ కేసులను మరియు అనుమానిత కుష్టు వ్యాధి కేసులను ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ పరీక్షించారు. ఈ సంధబ్భంగా ప్రతి ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు ప్రజల్లో క్యాన్సర్ యొక్క లక్షణాలు, క్యాన్సర్ ఏ విధంగా వ్యాప్తి చెందుతుందో ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. క్యాన్సర్ సంబంధించిన లక్షణాలు ఏవరైనా ఉంటే వెంటనే నిపుణులు, డాక్టర్ దగ్గర చూపించి సరైన పరీక్షలు చేయించి వైద్యం చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓలు, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## షాపుల వారికి ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

**బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 6 , ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రతి ఒక్క షాపుకు లైసెన్స్ తప్పనిసరి అని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం వార్డ్ శానిటేషన్ సెక్రెటరీస్ లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి షాపు వారు ఈ నెల చివరి వరకు ట్రేడ్ బకాయిలు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా వెంటనే చెల్లించవచ్చ నీ మార్చి 1వ తేదీ నుండి యాభై శాతం అపరాధ రుసుంతో బకాయిలు చెల్లించవలసి వుంటుందన్నారు. ఎవరైనా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు తీసుకోని వారు వెంటనే సంబంధింత సచివాలయములోని శానిటరీ సెక్రటరీని సంప్రదించి వెంటనే తీసుకోవలెనని షాప్ యజమానులకు విజ్ఞప్తి చేశారు.

## రహదారులు లేక అవస్థలు పడుతున్న కాలనీ వవాసులు

**సిద్దవటం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించిన హౌసింగ్ కాలనీలలో పలు రహదారులు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం 2020, 21 సంవత్సరంలో మండలంలో 652 పక్కా గృహాలు మంజూరయ్యాయి. నాటి నుంచి నేటి వరకు సీసీ రోడ్డు నిర్మించిన దాఖలాలు లేక గృహ నిర్మాణ వాసులకు ఇబ్బంది తప్పలేదు. అనువైన ప్రాంతాలలో లే అవుట్లు లబ్ధిదారులకు మంజూరు చేయక కొండ ప్రాంతాల్లో వన్యప్రాణులు సంచరించే ప్రాంతాలలో ఇవ్వడంపై కాలనీ వాసులకు ఇబ్బందులు తలెత్తాయి. మాధవరం, సిద్దవటం, కడపాయపల్లె, ఉప్పరపల్లె గుట్టల్లో పక్కా గృహాలు మంజూరయ్యాయి. కొంత మంది బేస్ మట్టం వరకు నిర్మించుకొని ఆపై పూర్తి చేయక కట్టడాలు నిర్మాణాలు ఆగిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి హౌసింగ్ కాలనీలలో సీసీ రోడ్డు నిర్మించాలని కాలనీవాసులు తెలిపారు. హౌసింగ్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణాలపై హౌసింగ్ ఏఈ చెన్నయ్యను వివరణ కోరగా మండలంలో ఉన్న హౌసింగ్ కాలనీలకు సీసీ రోడ్ల నిర్మాణాలకు ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని మంజూరైన వెంటనే పనులు చేపడతామన్నారు.

## జెస్సికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం

**బ్రహ్మంగారి మఠం: ఫిబ్రవరి 06 ప్రభాతవార్త**



జంప్ రోప్ అండర్ 14 విభాగంలో నేపాల్ లో జాతీయస్థాయిలో బంగారు పథకాన్ని సాధించిన గోవింద మాంబ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని చిత్రాల జెస్సికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆమె ప్రతిభను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో జపాన్ లో జరిగే క్రీడల్లో పాల్గొనేందుకు తమ వంతు ఆర్థిక సహాయంగా 50 వేల రూపాయల ను మూడమాల పోలిరెడ్డి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి ద్వారా అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్రాల జెస్సి జాతీయస్థాయి లో బంగారు పథకాన్ని సాధించడం మన మండలానికి కాకుండా మన జిల్లాకు గర్వకారణమని అన్నారు యాభై రూపాయలు,యస్ ఆర్ శ్రీనివాసుల రెడ్డి యువసేన ఆధ్వర్యంలో 50 వేల రూపాయల విరాళాన్ని సేకరించి చిత్రాల జెస్సికి అందించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రామయ్య, బోలా శ్రీనివాసులు, శ్రీరాములు, కల్లూరు దస్తగిరి,ఇటుకల రవి గౌడ్,నారాయణ, రఘు, చలపతి, పురుషోత్తం, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ నియమాకాల్లో సత్తా చాటిన శ్రీ సాయి విద్యార్థులు

**రాయచోటి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**



శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కోసం గురువారం నాడు డీకోడింగ్ ల్యాబ్స్ సంస్థ, బెంగుళూరు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ ఉద్యోగ నియామకాల కార్యక్రమానికి హాజరైన డీకోడింగ్ ల్యాబ్స్ డైరెక్టర్ రవి శాస్త్రి, మరియు హెచ్ ఆర్ మేనేజర్ వినోద్ కుమార్ హాజరైన విద్యార్థినీ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఐటీ రంగ నియామకాల విధివిధానాలను, రాత పరీక్ష ,గ్రూప్ డిస్కషన్, వంటి అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగించారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఐటీ రంగం ఉద్వాసన రంగాన్ని అధిగమించి తిరిగి నియామకాల జోరు అందుకుంటున్నదని వివరించారు. సంస్థ నిర్వహించిన వివిధ దశల ఎంపిక ప్రక్రియలో కళాశాల నుండి 5మంది విద్యార్థులు కే.సాత్విక, ఎం మనీషా, సి.వెన్నెల, వి.సాయిప్రసన్న మరియు వై.అమర్నాథ్‌రెడ్డి ప్రతిభ కనబరిచి సాఫ్ట్వేర్ ట్రైనీ ఉద్యోగాలకు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన వారికి నాలుగు లక్షల వార్షిక వేతనం అందుతుందని తెలియజేశారు. కళాశాలలో ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి అన్ని రకాల మోలిక వసతులు కల్పిస్తున్నామని పోటీ పరీక్షల ప్రతిభ కనపరచడానికి అవసరమగు అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్ ,రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ ,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్, వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి



**ముద్దనూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ సమీపంలో ఉన్న రేషన్ బియ్యం గోదామును జమ్మలమడుగు ఆర్డిఓ ఆదిమూలపు సాయి శ్రీ గురువారం నాడు పరిశీలించారు. నిత్యావసర సరుకులు బియ్యం, కంది బేడలు, చక్కెర మరియు వాటి పంపిణీ స్టాక్, మరియు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ముద్దనూరు తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించి పలు రకాల రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే ఫిర్యాదులను నిర్ణయిత గడువు లోపల పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. గ్రామ రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన అర్జీల స్థితి గతులను పరిశీలన చేశారు. మరణ ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతమే జారీ చేయాలని మరణ ధ్రువీకరణ పత్రాల లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూ సమస్యల పైన బాధితుల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే ఉన్నతాధికారాలకు తెలియపరచి సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరద కిషోర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి ఒకటి నుంచి ప్లాస్టిక్ నిషేధం



**కమలాపురం ఫిబ్రవరి 06 ప్రభాత వార్త**

ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ప్లేట్లు మార్చి 1వ తేదీ నుండి పట్టణ పరిధి నందు నిషేధిస్తున్నామని పట్టణ ప్రజలు, వ్యాపార వర్గాలు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాధ్ తెలిపారు గురువారం. స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు వ్యాపార సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం నగర పంచాయతీలో ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారితో తెలిపారు. వ్యాపార సంస్థల యజమానులు ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగులు, పేపర్ కవర్లు, పేపర్ గ్లాసులు వినియోగించాలని ప్లాస్టిక్ నిషేధాన్ని మార్చి ఒకటో తేదీ నుండి సంపూర్ణంగా అమలు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు ప్రతి షాప్ ముందర ప్లాస్టిక్ నిషేదనకు సంభందించిన నోటీసు బోర్డు ఉంచాలని ఆయన తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న రాష్ట్ర మంత్రి



**లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకు మండల కేంద్రంలోని మతిస్థిమితం లేని షేక్ సుభాన్‌ను 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్‌కు తరలించినట్లు టిడిపి లక్కిరెడ్డిపల్లి మండల ఇంచార్జి యనమల మదన్ మోహన్ పేర్కొన్నారు. మతిస్థిమితం లేని సుభాన్‌కు ఇటీవలే యాక్సిడెంట్‌లో రెండు కాళ్ళకు గాయలై అవస్థలు పడుతున్నట్లు రాష్ట్ర ఐ.టి. మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి వెళ్లిందని, అతను పడుతున్న అవస్థలకు చలించిన మంత్రి నారా లోకేష్ సుభాన్‌కు మెరుగైన వైద్యం అందించి ఆ కుటుంబాన్ని అదుకోవలంటూ ట్విట్టర్ వేదిక ద్వారా షేర్ చేసారు. మంత్రి నారా లోకేష్ ట్విట్టర్‌కు స్పందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అతని ఆరోగ్య పరిస్థితుల తదితర అంశాలను టిడిపి లక్కిరెడ్డిపల్లి మండల నాయకులు యనమల మదన్ మోహన్ ద్వారా అడిగి తెలుసుకొని ఆయనకీ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు వారు తెలిపారు. వెంటనే 108 ద్వారా కడప రిమ్స్‌కు తరలించడం జరిగిందన్నారు. మండిపల్లి నాగిరెడ్డి చార్టిబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసహాయం అందించినట్లు కుడా వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామరాజు, రామచంద్ర , డీలర్ అన్వర్, సయ్యద్ మసూద్, ముక్తార్ అహమద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, మండిపల్లి అభిమానులు పాల్గొన్నారు.



## రాయలసీమలో కృష్ణా నది బోర్డు ఏర్పాటు చేయాలి

**చాపాడు. ఫిబ్రవరి 6. ప్రభాతవార్త.**

రాయలసీమ జిల్లాలలో ప్రవహించే కృష్ణా నది బోర్డు ప్రధాన కార్యాలయం కర్నూలు పట్టణంలో ఏర్పాటు చేయాలని కోరుతూగురువారం రైతు సేవా సమితి ఆధ్వర్యంలో తహసిల్దార్ రమా కుమారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సేవా సమితి నాయకుడు ఆవులవెంకటరమణ మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలోని మండలంలోని రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు లేనిపక్షంలో 12వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతవరం వెంకట సుబ్బారెడ్డి, ప్రసాద్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## శనగపంటలో పంట కోత ప్రయోగాలు

**ముద్దనూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

తుపాను, మరియు పొగ మంచు (మొగిలి)ప్రభావంతో పూత, దెబ్బతిని దిగుబడులు ఆశాజనకంగా లేవు అని అధికారులకు విన్నపించిన గ్రామ రైతులు. ముద్దనూరు మండలంలోని నల్లబల్లె రెవెన్యూ గ్రామములో పంట కోత ప్రయోగాలను పరిశీలించి, దిగుబడులను అంచనా వేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబిలో ఎంపిక చేసిన శనగ పంటలో ఎంపిక చేసిన రైతుల పొలంలో 5 5మీటర్ల దూరంలో పంట కోత ప్రయోగాలను ఫ్యూచర్ జనరల్లి ఇండియా ఇన్సూరెన్సు కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి డిస్ట్రిక్ట్ మేనేజర్ లింగయ్య, గ్రామ రైతుల సమక్షంలో ప్రయోగాలను చేసి దిగుబడులను అంచనా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ యస్ కె సిబ్బంది యస్. వెంకట రమణ,యన్ రామ సుందర్ రెడ్డి, గ్రామ రైతులు మధన్ మోహన్ రెడ్డి, ఆర్.నారాయణ, నాగరాజు, యమ్.ప్రభావతి మరియు గ్రామ నౌకర్ యన్.సుధాకర్ పాల్గొన్నారు.

## మల్లయ్య కొండ అభివృద్ధి పనుల తనిఖీ



**తంబళ్లపల్లె ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండపై మహాశివరాత్రి సందర్భంగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారనాథరెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొండపై భక్తులకు తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, మోలిక సదుపాయాలు, కొండ కింద జరిగే అన్నసంతర్పణ కార్యక్రమం పై అధికారులు, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొండపై ప్రస్తుతం నిర్మిస్తున్న మరుగుదొడ్లు భక్తులకు అసౌకర్యంగా ఉంటుందని దూరంగా నిర్మించాలని టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ఉత్తమ రెడ్డి, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులకు సూచించారు. వారు సైతం స్పందించి మరుగుదొడ్లు ప్రస్తుతం కోనేరు అవతల గల మరుగుదొడ్లు పక్కనే నూతన మరుగుదొడ్లు సైతం నిర్మాణం చేస్తామని దైవ కార్యానికి ఎవరు సలహా ఇచ్చిన మంచిదేనని విలేకరులకు తెలిపారు.

## నేటి నుంచి క్రీడా పోటీలు

**కమలాపురం ఫిబ్రవరి 06 ప్రభాత వార్త**

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డిగ్రీ అండ్ పిజి కళాశాల నందు 7,8 తేదీలలోరెండు రోజుల పాటు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ సివి రాజగోపాల్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాల ఆవరణంలో యోగి వేమన యూనివర్సిటీ సహకారంతో బాల్ బ్యాడ్మింటన్, హ్యాండ్ బాల్, సాఫ్టు బాల్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారని, అదేవిధంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి నేతృత్వంలో ఈ క్రీడల పోటీలు జరుగుతాయి అని తెలిపారు.

## విశ్వసనీయత గురించి జగన్ మాట్లాడడం హాస్యాస్పదం

**వేంపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**



వైకాపా అధ్యక్షులు జగన్ విశ్వసనీయత, విలువలు గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. దుశ్శాసనుడు మహిళా సాధికారిత గురించి, చింతామణి పాతివ్రత్యం గురించి, గాడ్సే అహింస గురించి మాట్లాడితే ఎలా ఉంటుందో జగన్ మాట్లాడడం కూడా అలా ఉంటుందన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా వున్నప్పుడు రాజధానిగా అమరావతిని ఆహ్వానించి అధికారంలోకి వచ్చాక రాజధానిని విశాఖకు తరలించాలని ప్రయత్నం చేశాడన్నారు. ప్రతిపక్షం లో వున్నప్పుడు పోలవరాం జాతీయ ప్రాజెక్టును కేంద్రమే నిర్మించాలి అని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట మార్చాడన్నారు. దశల వారీ మద్య నిషేధం అని చెప్పి దశల వారీ మద్య నిషాను అమలు చేశాడని తెలిపారు. విశ్వసనీయత గురించి జగన్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని హితవు పలికారు.

## ఉర్దూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

ఉర్దూ విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్క రించేందుకు కృషిచేస్తానని మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదా రుడు ఎమ్.షరీఫ్ పేర్కొన్నారు. పట్టణంలోని పలు ఉర్దూ విద్యాసంస్థలను గురువారం సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందని, అధ్యాపకులు తమను రెగ్యూలర్ చేయాలని వినతి పత్రం అందచేశారు. కళాశాలలో అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, లైబ్రరి, డిజిటల్ క్లాస్ రూమ్లు ఏర్పాటు చేయాలని కోరారు. తెలుగు ఇంగ్లీషుమీడియం విద్యార్థులకు ఇచ్చినట్లుగానే ఉర్దూమీడియం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్త కాలు అందించాలని కోరారు. కొత్తకొట్టాల, మొడంపల్లె మున్సిపల్ ఉర్దూ ఉన్న త పాఠశాలలను పరిశీలించి విద్యార్థులతో వారి సమస్యలు తెలుసుకున్నారు.

## కస్తూరిబా పాఠశాలకు ప్రహరీగోడ మంజూరు

**నిమ్మనపల్లె, ఫబ్రవరి 6 ప్రభాతవార్త :**

మండలంలోని కస్తూరిబా పాఠశాలకు ప్రహరీగోడకు రూ.96లక్షలతో ప్రహరీగోడ మంజూరు అయినట్లు ఎఫ్ఓ మునివెంకటమ్మ తెలిపారు. ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థినులు. ఉపాధ్యాయులు అవస్థలు పడుతుండగా ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను గుర్తించి పాఠశాల ప్రహరీగోడ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని ఎమ్మెల్యే షాజహాన్‌బాషాచేతుల మీదుగా భూమిపూజ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

## సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలి



**కలకడ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**

వాహనాలను నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని కలకడ సర్కిల్ ఇన్స్పెక్టర్ గురునాథ సూచించినట్లు తెలిపారు. మండలంలోని బాటవారిపల్లె సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలవ సమీపంలో వాహనాలను తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన రికార్డులు కలిగి ఉండాలని, సూచించామన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లేకుంటే అపరాధ రుసుములు విధించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని, వాహనాలకు సంబంధించిన రికార్డులు పూర్తిస్థాయిలో ఉండాలని పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఫోర్ వీలర్ నడిపే వారికి ఉండాలని సూచించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై రామాంజనేయులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం మంచి లాభదాయకం



**సుండుపల్లి, పిబ్రవరి 06, ప్రభాతవార్త :**

మండల పరిధిలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు ద్రావజీవమృతం, ఘనజీవమృతం తయారు చేసుకోవడంలో మెలుకువ తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్‌లు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల మంచి ఆదాయం తో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ వై. రాము, ఇంచార్జ్‌లు రమేష్, అంజి, రామ్మోహన్, రామంజి, వెంకటయ్య పాల్గొన్నారు.

## చైతన్య హైస్కూల్ విద్యార్థినికి ద్వితీయ బహుమతి

**వేంపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**



శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థిని కె. చరిత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జనవరి 14 నుండి 30 వరకు నిర్వహించిన జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా జరిగిన మండల స్థాయి వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి సాధించింది. ఈ విద్యార్థిని పెంపుడు జంతువుల సంరక్షణ అనే అంశంపై తన వ్యాసాన్ని సమర్పించింది. పాఠశాల డైరెక్టర్ చేతన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యార్థిని ప్రతిభ పాఠశాలకు గర్వకారణం అన్నారు. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

## సంక్షేమం, అభివృద్ధితో ప్రజల మనసులలో నిలిచిన వైసిపి



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

నియోజకవర్గంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డితోపాటు ఆయన వెంట నడిచిన వైసిపి నాయకులని టిడిపి కాదని మున్సిపల్ వైస్ చైర్మన్ సిఎస్ ఖాజా మొహిద్దిన్ స్పష్టం చేశారు. గురువారం స్థానిక వసంతపేటలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 31న జరిగిన కౌన్సిల్ సమావేశానికి చట్టబద్ధత లేదని మరో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ముక్తియార్ ఖండిస్తూ ఆ సమావేశం చట్ట ప్రకారమే జరిగిందని తెలపడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు. మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి జనవరి 30వ తేదీన సమావేశం వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ మల్లికార్జునకు, కౌన్సిలర్లకు, మీడియాకు తెలిపారని, మున్సిపల్ ఛైర్మన్ వాయిదా వేసిన సమావేశాన్ని తిరిగి నిర్వహించ రాదని ఏపి మున్సిపల్ మ్యాన్యువల్ లో వుందని స్పష్టం చేశారు. తమది అరాచక పాలన అని, తాము అభివృద్ధి చేయలేదని తెలిపిన ముక్తియార్ ఆయన వార్డులో తమ పాలనలో జరిగిన బిజిఆర్ రోడ్డు అభివృద్ధిని గమనించాలని, మున్సిపాలిటీలో తాము చేసిన అభివృద్ధిని తెలుసుకోవాలన్నారు. మార్కెట్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో నిధులు తేవాలని సూచించారు. ఇప్పుడు అధిక బడ్జెట్ అంటున్న టిడిపి నాయకులు గతంలో ఎందుకు తెలపలేదని ప్రశ్నించారు. వారు మార్కెట్ పూర్తి చేయని పక్షంలో తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామని వివరించారు. నూతన కూరగాయల మార్కెట్ విషయంలో వ్యాపారులతో పాటు ప్రజల గురించి కూడా ఆలోచన చేశామని తెలిపారు. తాము ఓడినా ప్రజల హృదయాలలో వున్నామని, కూటమి నేతలకు కేవలం ఈవీఎం బాక్స్ లలోనే తప్పా ప్రజా హృదయాలలో స్థానం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నడింపల్లి చాంద్ బాష, కింగ్ బాష తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**వాల్మీకిపురం, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:**

శ్రీ షిరిడిసాయి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 75 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. అలాగే వీరిలో 28 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు డాక్టర్ చెతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ అభివృద్ధికి ఇంధన పొదుపు, ఈపీకే అవసరం



**పీలేరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**

ప్రజా రవాణా సంస్థ ఆర్థికాభివృద్ధికి ఇంధన పొదుపుతో పాటు ఈపీకే సాధించడం చాలా అవసరమని పీలేరు ఆర్టీసీ డిపో ఇంచార్జ్ మేనేజర్ నిర్మల తెలిపారు. స్థానిక ఆర్టీసీ గ్యారేజీలో గురువారం డిపో పరిధిలోని ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ నిర్వహించారు. 2025 జనవరి మాసంలో అత్యధిక ఇంధన పొదుపు సాధించి ప్రథమ స్థానం సాధించిన వి.ఎర్రయ్యకు రూ.500, ద్వితీయ స్థానంలో నిలిచిన పి.మహేశ్వర్‌కు రూ.300 నగదు బహుమతులను గెలుచుకున్నారు. అలాగే అధిక ఈపీకే సాధించిన ఇద్దరు కండక్టర్లకు, ఒక టిమ్ము డ్రైవర్‌కి పురస్కారాలు ప్రధానం చేశారు. పురస్కారాలు అందుకున్న వారిలో 47.56 శాతం ఈపీకే సాధించిన కండక్టర్.పి. మస్తాన్, 40.83 ఈపీకే సాధించిన ఎస్. హరిబాబు, 48.21 ఈపీకే సాధించిన టిమ్స్ డ్రైవర్ పి. పురుషోత్తం ఉన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ మేనేజర్ సుబ్బమ్మ, బిఎస్ఎమ్ బాబునాయక్, ఎంఎఫ్ హరినాథ్‌రెడ్డి, సుబ్బరామయ్య, సివి రమణ, సూపర్వైజర్లు, మెకానిక్‌లు, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు జోయాలుకాస్ సీసీ కెమెరాలు



**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

రాజంపేట ప్రభుత్వ పాఠశాలకు జోయాలుకాస్ సంస్థ సీసీ కెమెరాలు వితరణ చేసింది. సంస్థ ప్రతినిధులు గురువారం హై స్కూల్ కి వచ్చి విద్యార్థుల కోసం 11 సిసి కెమెరాలు అమర్చుటకై సహాయం అందించారు. అందుకు సంబంధించి 67,155 రూపాయలు చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగమణికి అందించారు. సీసీ కెమెరాలు అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యాజమాన్య కమిటీ ఛైర్మన్ మొహమ్మద్ హుస్సేన్ ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే హైస్కూల్లో సీసీ కెమెరాలు బిగించి దాదాపు పూర్తిస్థాయిలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో హైస్కూల్ ఉంటుందన్నారు.

## మాఘమాసంలో దండోరమ్మకు పూజలు

**సుండుపల్లి, పిబ్రవరి 06, ప్రభాతవార్త:**



యర్రమనేనిపాలెం గ్రామం గంగిరెడ్డిగారిపల్లి దగ్గర వెలసిన దండోరమ్మకు గ్రామంలోని భక్తులు, ప్రజలు మాఘమాసం లోభక్తి శ్రద్దలతో పూజలు, అమ్మగారికి పట్టు వస్త్రాలు, నైవేద్యాలు, అభిషేకాలు చేసారు. ఆలయ కార్య నిర్వాహకులు అన్నదానాలు చేసి మ్రొక్కు బడులు తీర్చుకొన్నారు.

## యువతకు ఆదర్శం యూసఫ్



**వాల్మీకిపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**

భారతదేశానికి వన్నె తెచ్చిన క్రీడాకారుడు, మన జిల్లా యువకుడు యూసఫ్ అని తెదేపా పీలేరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్బాషా అన్నారు. నేపాల్దేశంలో జనవరి 2025లో జరిగిన షూటింగ్ బాల్ టోర్నమెంట్లో భారత్ తరపున ప్రాతినిథ్యం వహించిన మన జిల్లా వాసి యూసఫ్ ఫైనల్ మ్యాచ్లో పాకిస్థాన్‌తో తలపడి గెలవడంతో పాటు విశేష ప్రతిభ చూపి బంగారు పతకం సాధించిన యూసఫ్ గురువారం వాల్మీకిపురానికి వచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని ముస్లిం యువత మాకుమ్మడిగా కలిసి యూసఫ్కు ఘన స్వాగతం పలకడంతో పాటు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొవైట్ సయ్యద్బాషా మాట్లాడుతూ యువతకు ఆదర్శం యూసఫ్ అని, యూసఫ్ను ఆదర్శంగా తీసుకుని యువత క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీహరి, డిష్ బద్రర్స్, ఇమ్రానా ష్వా, బాబు, మోహన్ కుమార్, పీర్ బాషా, బాబా, ఖలందర్, మున్వర్, అహ్మద్, షాహిద్, జాకీర్, ఇర్ఫాన్, అలీ, ఇంతియాజ్, మైనార్టీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

నులిపురుగులను నులిమేద్దాం పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నులిపురుగుల నివారణ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మరియు ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం అర్బన్ టాస్క్ ఫోర్స్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 10 వ తేదిన జాతీయ నులిపురుగుల దినం కావున పట్టణంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు మరియు ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కూల్, కాలేజీల నందు వున్న 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపల పిల్లలందరికి నులిపురుగుల నివారణ కోసం ఆల్బండజోల్ మాత్రలు వేస్తారని, నులిపురుగులు సోకిన పిల్లలు రక్తహీనత, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వాంతులు, వీరేచనాలు, బరువు తగ్గడం పోషకాల లోపం, నీరసం మొదలగు లక్షణాలు వుంటాయని, ఈ నులిపురుగుల సంక్రమణను తగ్గించడానికి గోళ్ళను చిన్నవిగా, శుభ్రంగా వుంచుకోవడం, శుభ్రమైన నీటిని త్రాగడం, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం, బయట తిరిగేటప్పుడు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయకుండా వుండడం, మరుగు దొడ్డిని వాడడం, ఆహారాన్ని కప్పి వుంచడం, కూరగాయలను మరియు పళ్ళను శుభ్రమైన నీటితో కడగడం, ఏదైనా తిన్నకముందు మరియు తిన్న తర్వాత, మరుగు దొడ్డి వాడిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం వంటివి చెయ్యాలని ప్రజలందరూ మీ పిల్లలకు సంవత్సరానికి రెండుసార్లు అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్ మరియు కాలేజీ ల నందు వేసే ఆల్బండజోల్ మాత్రలు వేయించి ఆరోగ్యంగా వుండేలా చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ హైమావతి, అర్బన్ వైద్యాధికారులు డాక్టర్ నజీర్ బాష, డాక్టర్ మోనిక, డాక్టర్ హిమబిందు, డాక్టర్ భరత్, డాక్టర్ అలీం, డాక్టర్ పద్మిని, హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంకటేశ్వర్లు, శోభారాణి, హెచ్ఇఒ సుబ్బరాయుడు, సూపర్ వైజర్ జయమ్మ, సిఒలు సుబ్బారెడ్డి, శ్రీదేవి, నాగజ్యోతి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## 8 నుంచి పార్వతి మూలవర్ల విగ్రహాల ప్రతిష్ట

**రామాపురం, ఫిబ్రవరి 06, ప్రభాత వార్త**

మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కడవకూటివాండ్లపల్లె సమీపంలో వెలసిన మరకత శివలింగం శివాలయంలో ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు ధ్వజ. పార్వతి మూలవర్ల విగ్రహాల ప్రతిష్ట శిఖర ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ కార్య నిర్వాహకులు తెలిపారు. 8న ఉదయం మహా గణపతి పూజ. పుణ్యావాచకం. గంగా మాత పూజ. కలశ పూజ. యంత్ర పూజ. మహా మంగళహారతి. సాయంకాలం ముగ్గుల పోటీలు. సైకిల్ పోటీలు. కుర్చీ పోటీలు. అనంతరం పాటకచేరి కలదు. సాయంత్రం అగ్నిపర్తిష్ట.అగ్ని దీక్ష. హోమం మూల మంత్రము. మంత్ర జపాలు. జల నివాసం మంగళహారతి. తొమ్మిది ఉదయం పాతకాల పూజ కలషా పూజ. యంత్ర పూజ. రుద్రాభిషేకం. హోమాలు. శివపారాయణం. నవగ్రహ పూజలు.అవాహిత దేవతల పూజ. మహా మంగళహారతి. సాయంత్రం కోలాటం చెక్కభజన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శివపార్వతుల కళ్యాణం తీర్థప్రసాదాలు అన్నదానం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

